Registered No. HSE/49. [Price : Rs.2.00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 42] AMARAVATI, WEDNESDAY, 27th SEPTEMBER 2023.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 27th September, 2023.

### L.A. BILL No. 42 of 2023.

**A BILL FURTHER TO REGULARISE THE SERVICES OF PERSONS APPOINTED ON CONTRACT BASIS.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh In the Seventy-fourth year of the Republic of India as follows:-

### CHPATER -1

### PRELIMINARY

1. (1) This Act may be called the Andhra Pradesh Regularisation of Services of Contract Employees Act, 2023. *Short title, Extent and commencement.*

(2) It shall extend to the persons, who have been appointed on Contract basis on or before 2nd June 2014 and are continuing till date in Government Departments.

(3) It shall come into force on such date as the State Government may, by notification, appoint.

2. In this Act, unless the context otherwise requires,-

(1) "Persons appointed on Contract Basis" means a person appointed in Government Departments duly following the conditions specified in Clause 3 under Chapter-II of this Act;

**Explanation:** The persons so appointed on contract basis.

(2) '"Government" means the Government of Andhra Pradesh;

(3) "Government Department" means the Government Departments as enumerated in the Schedule to this Act.

(4) "Regularisation" means the substantive appointment, under the provisions of this Act, of a person appointed on contract basis in a Government Department.

(5) "National Pension System (NPS)" means the contributory pension system referred to in section 20 of the Pension Fund Regulatory and Development Authority Act, 2013, whereby contributions from a subscriber are collected and accumulated In an Individual pension account using a system of points of presence, a Central Record keeping Agency and pension funds, as may be specified by regulations by Pension Fund Regulatory and Development Authority;

(6) 'Notification' means a notification published in the Andhra Pradesh Gazette;

## CHAPTER-II

## REGULARIZATION OF SERVICES OF PERSONS APPOINTED ON CONTRACT BASIS

3. Notwithstanding anything contained in any law/ Rule/ Notification/ Government order for the time being in force, the. persons appointed on contract basis, shall be regularised, subject to fulfilment of the following conditions. Conditions of eligibility for regularisation.

(1) Regularization shall be applicable to the persons appointed on contract basis in the Government Departments only,

(2) The persons should have been appointed on contract basis as on 2nd, June 2014 and should be continuing as on the date of the commencement of this Act.

(3) The contract appointments should have been made on full time basis only. The appointments made on Part- time, Hourly, Guest Basis, etc., shall not be considered for the purpose of regularisation.

(4) The contract appointments should have been made against substantive vacancies of permanent sanctioned posts with concurrence of Finance Department under the provisions of this Act.

Provided that such persons appointed on contract basis, if discontinued temporarily in vacation departments, shall also be entitled to be regularised under this Act, subject to condition (5) of Section 3;

(5) The regularisation of a .person appointed on contract basis shall be considered, only If his Initial appointment was in due compliance with the procedure relating to:

(i) Selection Process

(il) Rule of reservation

(ill) Eligibility, age & educational qualifications prescribed for the post

(Iv) Notification of Vacancies

(6) The regularisation shall be only, against, clear vacancies after duly excluding the vacancies notified by the recruitment bodies such as Andhra Pradesh Public Service Commission (APPSC),Andhra Pradesh State Level Police Recruitment Board (APSLPRB), etc.,

Counting the contract service for benefits.

4. Notwithstanding anything contained in any law for the time being in force, the regularization shall be with prospective effect only i.e., with effect from the date of issue of orders of regularization under this Act. The period rendered on contract basis shall not be counted for any service benefits.

Pension Benefits.

5. The persons so regularized shall bis governed by the provisions of the National Pension System (NPS) as adopted by the Government and with prospective effect only..

## CHAPTER-III
## MISCELLANEOUS

Power to make Rules.

**6.** Subject to the provisions of this Act, the Government may, by notification in the official Gazette, make Rules to give effect to the provisions of this Act.

Power to remove difficulties.

**7.** (1) If any difficulty arises in giving effect to the provisions of this Act, the Government of Andhra Pradesh may, by order published In the official Gazette, make such provisions, not inconsistent with the provisions of this Act, as appear to it to be necessary or expedient for removing the difficulty:

Provided that no order shall be made under this section after the expiry' of three (3) years from the commencement of this Act.

(2) Every order made under this section shall be laid, as soon as may be after it is made, before the State Legislature.

**SCHEDULE**

| S.No | Department Name |
|---|---|
| 1 | AGC01--(Agriculture Marketing & Co-Operation Secretariat) |
| 2 | AGC02--(Agriculture Department) |
| 3 | AGC03--(Horticulture Department) |
| 4 | AGC04--(Sericulture Department) |
| 5 | AGC05--(Marketing Department) |
| 6 | AGC06--(Registrar Of Co-Operative Societies) |
| 7 | AHF01--(Animal Husbandry Dairy Development & Fisheries Secretariat) |
| 8 | AHF02--(Animal Husbandry Department) |
| 9 | AHF03--(Fisheries Department) |
| 10 | BCW01--(Backward Classes Welfare Secretariat) |
| 11 | BCW02--(Backward Classes Welfare Department) |
| 12 | EFS01--(Environment Forest Science & Technology Secretariat) |
| 13 | EFS02--(Principal Chief Conservator Of Forests) |
| 14 | EHE01--(Higher Education Secretariat) |
| 15 | EHE03--(Collegiate Education Department) |
| 16 | EHE04--(State Archives) |
| 17 | EHE06--(Oriental Manuscripts Department) |
| 18 | ENE01--(Energy And Infrastructure Secretariat) |
| 19 | ENE02--(Chief Electrical Inspector To Government) |
| 20 | ESE01--(Secondary Education Secretariat) |
| 21 | ESE02--(School Education Department) |
| 22 | ESE03--(Government Examinations Department) |
| 23 | ESE08--(Registrar Of Publications) |
| 24 | ESE09--(Adult Education Department) |
| 25 | ESE10--(Public Libraries Department) |
| 26 | ESE11--(Jawahar Bal Bhavan) |
| 27 | ESE12--(Government Textbook Press) |
| 28 | ESE14--(Intermediate Education Department) |
| 29 | EWS01--(Economically Weaker Section Welfare Secretariat) |
| 30 | FCS01--(Food & Civil Supplies Secretariat) |
| 31 | FCS02--(Food And Civil Supplies Department) |

| | |
|---|---|
| 32 | FCS03--(Legal Metrology Department) |
| 33 | FCS04--(Andhra Pradesh State Consumer Disputes Redressal Commission) |
| 34 | FIN01--(Finance Secretariat) |
| 35 | FIN02--(Treasuries And Accounts Department) |
| 36 | FIN03--(State Audit Department) |
| 37 | FIN04--(Life Insurance Department) |
| 38 | FIN05--(Pay And Accounts Officer) |
| 39 | FIN08--(Works Accounts Directorate) |
| 40 | FIN09--(Andhra Pradesh State Diretorate Of Revenue Intelligence) |
| 41 | GAD01--(General Administration Secretariat) |
| 42 | GAD02--(Information & Public Relations Department) |
| 43 | GAD03--(Andhra Pradesh Public Service Commission) |
| 44 | GAD04--(Tribunal For Disciplinary Proceedings) |
| 45 | GAD05--(Anti-Corruption Bureau) |
| 46 | GAD06--(Protocol Directorate) |
| 47 | GAD07--(Governor & Governor Secretariat) |
| 48 | GAD08--(Lok-Ayukta&UpaLok-Ayukta) |
| 49 | GAD10--(Vigilance & Enforcement Directorate General) |
| 50 | GAD11--(Andhra Pradesh Bhavan New Delhi) |
| 51 | GAD12--(Andhra Pradesh Vigilance Commission) |
| 52 | GAD16--(Chief Electoral Officer) |
| 53 | GAD17--(Andhra Pradesh State Administrative Tribunal) |
| 54 | GAD18--(Translations Directorate) |
| 55 | GAD19--(Andhra Pradesh Information Commission) |
| 56 | GAD20--(Special Enforcement Bureau) |
| 57 | GAD57--(Special Investigation Team (Sit)) |
| 58 | GWS01--(Secretariat Of Gram Volunteers/Ward Volunteers & Village Secretariats/Ward Secretariats (Gvwv&Vsws) |
| 59 | GWS02--(Directorate Of Gram Volunteers / Ward Volunteers And Village Secretariats / Ward Secretariats) |
| 60 | HMF01--(Health Medical & Family Welfare Secretariat) |
| 61 | HMF02--(Medical Education Department) |
| 62 | HMF03--(Public Health And Family Welfare Department) |
| 63 | HMF04--(Family Welfare Department) |

| | |
|---|---|
| 64 | HMF05--(Institute Of Preventive Medicine) |
| 65 | HMF06--(Ayurveda Yoga Unani Siddha & Homeopathy (Ayush) Department) |
| 66 | HMF07--(Drugs Control Administration) |
| 67 | HOM01--(Home Secretariat) |
| 68 | HOM02--(Director General & Inspector General Of Police) |
| 69 | HOM03--(Director General & Inspector General Of Prisons) |
| 70 | HOM04--(Printing Stationery & Stores Purchase Department) |
| 71 | HOM05--(Director General Of State Disaster Response And Fire Services) |
| 72 | HOM06--(Sainik Welfare Department) |
| 73 | HOM07--(Police Academy) |
| 74 | HOM09--(Intelligence Department) |
| 75 | HOM11--(Home Guards) |
| 76 | HOM12--(Special Protection Force) |
| 77 | HOM13--(Grey Hounds) |
| 78 | HOM15--(Organisation Of Counter Terrorist Operations (Octopus)) |
| 79 | HOM16--(Commissioner Of Police Visakhapatnam) |
| 80 | HOM17--(Commissioner Of Police Vijayawada) |
| 81 | HOM18--(Prosecutions Department) |
| 82 | HOM19--(Crime Investigation Department (Cid)) |
| 83 | HOM20--(Andhra Pradesh Special Police(Apsp)) |
| 84 | HOU01--(Housing Secretariat) |
| 85 | HOU02--(Weaker Section Housing) |
| 86 | ICD01--(Water Resources Secretariat) |
| 87 | ICD02--(Command Area Development Authority) |
| 88 | ICD03--(Ground Water Department) |
| 89 | ICD05--(Water Resources (Administration)) |
| 90 | ICD06--(Major Irrigation Flood Control And Drainage) |
| 91 | ICD08--(Minor Irrigation Department) |
| 92 | ICD12--(N.T.R Telugu Ganga Project) |
| 93 | ICD17--(Central Design Organisation) |
| 94 | ICD18--(Inter State Water Resources) |
| 95 | ICD19--(Commissionerate Of Tenders) |

| | |
|---|---|
| 96 | ICD20--(Irrigation Projects Kadapa) |
| 97 | ICD21--(Hydrology Department) |
| 98 | ICD25--(Irrigation Projects North Coastal Districts) |
| 99 | ICD26--(Irrigation Projects Ongole) |
| 100 | ICD27--(Irrigation Projects Anantapur) |
| 101 | ICD28--(Polavaram Project) |
| 102 | ICD32--(Irrigation Projects Kurnool) |
| 103 | ICD33--(Resettlement And Rehabilitation Commissionerate) |
| 104 | ICD34--(Quality Control Wing For Andhra Region) |
| 105 | ICD43--(Godavari Delta System Dowlaiswaram) |
| 106 | ICD44--(Krishna Delta System Vijayawada) |
| 107 | IID01--(Infrastructure & Investment Secretariat) |
| 108 | IID02--(State Ports Directorate) |
| 109 | INC01--(Industries And Commerce Secretariat) |
| 110 | INC02--(Industries Commerce And Export Promotion Department) |
| 111 | INC03--(Handlooms & Textiles Department) |
| 112 | INC04--(Mines And Geology Department) |
| 113 | INC05--(Sugar Cane Commissioner) |
| 114 | ITC01--(Information Technology Electronics & Communications Secretariat) |
| 115 | LAE01--(Labour And Employment Secretariat) |
| 116 | LAE03--(Labour Department) |
| 117 | LAE05--(Factories Department) |
| 118 | LAE10--(Labour Court Guntur) |
| 119 | LAE11--(Labour Court-Cum-Industrial Tribunal Visakhapatnam) |
| 120 | LAE12--(Labour Court Anantapur) |
| 121 | LAE18--(Insurance Medical Services Department) |
| 122 | LAE19--(Boilers Department) |
| 123 | LAW01--(Law Secretariat) |
| 124 | LAW02--(Registrar General Of High Court) |
| 125 | LAW04--(Advocate General Of Andhra Pradesh) |
| 126 | LAW05--(Andhra Pradesh State Legal Services Authority) |
| 127 | LAW06--(Andhra Pradesh Judicial Academy) |
| 128 | LAW51--(Judge Judicial Preview) |

| | |
|---|---|
| 129 | LEG01--(Legislature Secretariat) |
| 130 | MAU01--(Municipal Administration And Urban Development Secretariat) |
| 131 | MAU02--(Municipal Administration Department) |
| 132 | MAU03--(Town And Country Planning Department) |
| 133 | MAU04--(Public Health Engineering Department) |
| 134 | MNW01--(Minorities Welfare Secretariat) |
| 135 | MNW02--(Minorities Commission) |
| 136 | MNW03--(Minorities Welfare Department) |
| 137 | PBE01--(Public Enterprises Secretariat) |
| 138 | PLG01--(Planning Secretariat) |
| 139 | PLG02--(Economics And Statistics Department) |
| 140 | PRR01--(Panchayat Raj And Rural Development Secretariat) |
| 141 | PRR02--(Panchayat Raj Department) |
| 142 | PRR03--(Panchayat Raj Engineering Department) |
| 143 | PRR04--(State Election Commission) |
| 144 | PRR05--(Rural Development Department) |
| 145 | PRR06--(Rural Water Supply Department) |
| 146 | PRR07--(Andhra Pradesh Academy Of Rural Development (Apard)) |
| 147 | REV01--(Revenue Secretariat) |
| 148 | REV02--(Land Administration Department) |
| 149 | REV03--(Commercial Taxes Department) |
| 150 | REV04--(Excise Department) |
| 151 | REV05--(Survey Settlement And Land Records Department) |
| 152 | REV07--(Endowments Department) |
| 153 | REV08--(Registration And Stamps Department) |
| 154 | REV10--(Relief And Disaster Management Commissionerate) |
| 155 | REV11--(Andhra Pradesh Value Added Tax Appellate Tribunal Visakhapatnam) |
| 156 | RTG01--(Department Of Real Time Governance) |
| 157 | SEI01--(Skill Development Entrepreneurship And Innovation Secretariat) |
| 158 | SEI02--(Employment And Training Department) |
| 159 | SEI03--(Technical Education Department) |
| 160 | SOW01--(Social Welfare Secretariat) |

| | |
|---|---|
| 161 | SOW02--(Social Welfare Department) |
| 162 | SOW03--(Tribal Welfare Department) |
| 163 | SOW04--(Tribal Welfare Engineering Department) |
| 164 | TRB01--(Transport Roads And Buildings Secretariat) |
| 165 | TRB02--(Administration State Roads & Road Safety Works (Rsw) Enc (R&B)) |
| 166 | TRB03--(Transport Department) |
| 167 | TRB14--(Public Transport Department) |
| 168 | WDC01--(Women Children Differently Abled And Senior Citizens Secretariat) |
| 169 | WDC02--(Women Development & Child Welfare Department) |
| 170 | WDC03--(Department For Welfare Of Differently Abled Transgender And Senior Citizens) |
| 171 | WDC04--(Juvenile Welfare Department) |
| 172 | YTC01--(Youth And Sports Secretariat) |
| 173 | YTC02--(Cultural Affairs Department) |
| 174 | YTC03--(Tourism Department) |
| 175 | YTC04--(Youth Services Department) |
| 176 | YTC05--(National Cadet Corps (N.C.C) Department) |
| 177 | YTC07--(Archaeology & Museums Department) |

## STATEMENT OF OBJECTS AND REASONS

In G.O.Rt.No.1567, G.A (Cabinet.I) Department, dated 10th July, 2019 a Group of Ministers (GoM) was constituted to examine the matter of regularisation of services of contract employees working in the Government Departments and other allied matters and furnish it's recommendations to the Government for taking a decision in the matter;

In G.O.Rt.No:2657 G.A (Cabinet.I) Department, dated 26th November, 2019, a Working Committee was formed to advise the GoM constituted to examine the matter of regularisation of services of contract employees working in the Government Departments and other allied matters;

The Working Committee submitted it's report to GoM on 21st June,2022 for their consideration;

The Council of Ministers in their Resolution vide Council Resolution Number 199/2023, dated 7th June 2023, resolved to regularize the services of contract employees working in the State Government;

There is a long pending demand from persons appointed on contract basis in Government Departments to examine the matter relating to the regularization of their services; in order to give quietus to the same, urgent action is needed;

A policy for regularisation of the services of persons appointed on contract basis has been formulated after several consultations at various levels;

This Bill seeks to give effect to the above decisions.

**BUGGANA RAJENDRANATH**
Minister for Finance & Planning, Commercial Taxes,
Skill Development & Training and Legislative Affairs.

## FINANCIAL MEMORANDUM

It is proposed to bring a Bill to regularize the services of estimated 10,117 Contract persons appointed on contract basis on or before 02.06.2014 and working in Government Departments with the approximate financial implications of Rs.311 Crores per Annum.

**BUGGANA RAJENDRANATH**
Minister for Finance & Planning, Commercial Taxes,
Skill Development & Training and Legislative Affairs.

**MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION**

Clauses 1(3), 2(6), 3(5) and 6 of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provision of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**BUGGANA RAJENDRANATH**
Minister for Finance & Planning, Commercial Taxes,
Skill Development & Training and Legislative Affairs.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Regularisation of Services of Contract Employees Bill, 2023, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**BUGGANA RAJENDRANATH**
Minister for Finance & Planning, Commercial Taxes,
Skill Development & Training and Legislative Affairs.

Dr. P.P.K. RAMACHARYULU,
Secretary General to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో

## 2023, సెప్టెంబర్ నెల, 27వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2023లోని 42వ శాసనసభ బిల్లు

కాంట్రాక్టు పద్ధతిపై నియమించబడిన వ్యక్తుల సర్వీసులను క్రమబద్ధము చేయుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది.

### అధ్యాయము-I

### ప్రారంభిక

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసు క్రమబద్ధీకరణ చట్టము, 2023 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది, ప్రభుత్వ శాఖలలో 2014 జూన్ 2వ తేదీన లేదా అంతకుముందు కాంట్రాక్టు ప్రాతిపదికపై నియమించబడి ఇప్పటి వరకు కొనసాగుతున్న వ్యక్తులకు విస్తరించును.

(3) ఇది, రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2. ఈ చట్టములో సందర్భము ఇతర విధముగా కోరిననే తప్ప,- నిర్వచనములు.

(1) "కాంట్రాక్టు ప్రాతిపదికపై నియమించబడిన వ్యక్తులు" అనగా ఈ చట్టములోని అధ్యాయము-II క్రింద ఖండము 3లో నిర్దిష్టపరచిన షరతులను విధిగా పాటిస్తూ ప్రభుత్వ శాఖలలో నియమించబడిన వ్యక్తి అని అర్థము;

విశదీకరణ : కాంట్రాక్టు ప్రాతిపదికపై నియమించబడిన వ్యక్తులు;

(2) "ప్రభుత్వము" అనగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అని అర్థము;

(3) "ప్రభుత్వ శాఖ" అనగా ఈ చట్టమునకు గల అనుసూచిలో పేర్కొనబడిన ప్రభుత్వ శాఖలు అని అర్థము;

(4) "క్రమబద్ధీకరణ" అనగా ప్రభుత్వ శాఖలో కాంట్రాక్టు ప్రాతిపదికపై నియమించబడిన వ్యక్తి యొక్క నియామకము ఈ చట్టపు నిబంధనల క్రింద స్థిర నియామకము అని అర్థము;

(5) "జాతీయ పింఛను విధానము (ఎన్‌పిఎస్)" అనగా పింఛను నిధి నియంత్రణ మరియు అభివృద్ధి ప్రాధికార చట్టము, 2013లోని 20వ పరిచ్ఛేదములో పేర్కొనిన చందా పింఛను విధానము అని అర్థము. దీని ద్వారా, పింఛను నిధి నియంత్రణ మరియు అభివృద్ధి ప్రాధికార సంస్థ నిబంధనలచే నిర్దిష్టపరచబడునట్టి ఉనికి అంశముల విధానము, ఒక కేంద్రీయ రికార్డు భద్రపరచు ఏజన్సీ మరియు పింఛను నిధులను ఉపయోగించుకొనుచూ చందాదారు నుండి చందాలను వసూలు చేసి వ్యక్తిగత పింఛను పద్దులో జమచేయుట జరుగుతుంది;

(6) "అధిసూచన" అనగా ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించబడిన అధిసూచన అని అర్థము;

## అధ్యాయము-II

## కాంట్రాక్టు ప్రాతిపదికపై నియమించబడిన వ్యక్తుల సర్వీసుల క్రమబద్ధీకరణ

క్రమబద్ధీకరణ కొరకు అర్హతా షరతులు.

3. ప్రస్తుతము అమలులో ఉన్న ఏదేని శాసనము/నియమము/అధిసూచన/ప్రభుత్వ ఉత్తరువులో ఏమి ఉన్నప్పటికీ, కాంట్రాక్టు ప్రాతిపదికపై నియమించబడిన వ్యక్తులు, ఈ క్రింది షరతులను పూర్తిచేయుటకు లోబడి క్రమబద్ధీకరించబడవలెను.

(1) ప్రభుత్వ శాఖలలో కాంట్రాక్టు ప్రాతిపదికపై నియమించబడిన వ్యక్తులకు మాత్రమే క్రమబద్ధీకరణను వర్తింపజేయవలెను.

(2) సదరు వ్యక్తులు, 2014 జూన్ 2వ తేదీ నాటికి కాంట్రాక్టు ప్రాతిపదికపై నియమించబడి ఉండవలెను మరియు ఈ చట్టము ప్రారంభపు తేదీ నాటికి కొనసాగుతూ ఉండవలెను.

(3) పూర్తికాల ప్రాతిపదికపై మాత్రమే కాంట్రాక్టు నియామకములు చేయబడి ఉండవలెను. పార్ట్‌టైమ్ ప్రాతిపదికపైన గంటలు, అతిథి ప్రాతిపదిక ఇతరత్రా చేయబడిన నియామకములు, క్రమబద్ధీకరణ కొరకు పరిశీలించబడవు.

(4) కాంట్రాక్టు నియామకములు, ఈ చట్టములోని నిబంధనల క్రింద ఆర్థిక శాఖ సమ్మతితో శాశ్వతముగా మంజూరు చేయబడిన పోస్టులు, స్థిర ఖాళీలకు మాత్రమే చేయబడవలెను:

అయితే, విరామావకాశ శాఖలలో కాంట్రాక్టు ప్రాతిపదికపై నియమించబడిన అట్టి వ్యక్తులు తాత్కాలికముగా విరమణ చేయబడినచో, అట్టి వ్యక్తులు కూడా 3వ పరిచ్ఛేదములోని 5వ షరతుకు లోబడి ఈ చట్టము క్రింద క్రమబద్ధీకరించబడుటకు అర్హత కలిగియుందురు.

(5) కాంట్రాక్టు ప్రాతిపదికపై నియమించబడిన వ్యక్తి క్రమబద్ధీకరణ, అతని ప్రాథమిక నియామకము ఈ క్రింది వాటికి సంబంధించిన కార్యవిధానమును విధిగా పాటించినపుడు మాత్రమే పరిశీలించబడును:

(i) ఎంపిక ప్రక్రియ

(ii) రిజర్వేషన్ నియమము

(iii) అట్టి పదవికి విహితపరచిన అర్హత, వయస్సు మరియు విద్యార్హతలు

(iv) ఖాళీల అధిసూచన

(6) ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను (ఏపిపిఎస్‌సి), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి పోలీసు నియామక బోర్డు (ఏపిఎస్ఎల్‌పిఆర్‌బి) వంటి నియామకపు సంస్థలు అధిసూచించిన ఖాళీలను విధిగా మినహాయించిన తరువాత స్పష్టమైన ఖాళీలకు మాత్రమే క్రమబద్ధీకరణ జరుగవలెను.

4. ప్రస్తుతము అమలులో ఉన్న ఏదేని శాసనములో ఏమి ఉన్నప్పటికీ, భవిష్య ప్రయోజన వర్తింపుతో, అంటే ఈ చట్టము క్రింద క్రమబద్ధీకరణ ఉత్తరువులను జారీచేసిన తేదీ నుండి మాత్రమే క్రమబద్ధీకరణ జరుగవలెను. కాంట్రాక్టు ప్రాతిపదికపై చేసిన కాలావధిని ఏవేని సర్వీసు ప్రయోజనములకు లెక్కించరాదు. ప్రయోజనముల కొరకు కాంట్రాక్టు సర్వీసును లెక్కించుట.

5. ఆ విధముగా క్రమబద్ధీకరించబడిన వ్యక్తులు, ప్రభుత్వము ఆమోదించిన జాతీయ పింఛను విధానము (ఎన్‌పిఎస్)లోని నిబంధనల ద్వారా మరియు భవిష్య ప్రయోజన వర్తింపుతో మాత్రమే నిర్వహించబడవలెను. పింఛను ప్రయోజనములు.

## అధ్యాయము-III

## వివిధములు

6. ఈ చట్టములోని నిబంధనలకు లోబడి, ప్రభుత్వము, అధికారిక గెజిటులో అధిసూచన ద్వారా ఈ చట్టములోని నిబంధనలను అమలుచేయుటకు నియమములను చేయవచ్చును. నియమములు చేయుటకు అధికారము.

7. (1) ఈ చట్టపు నిబంధనలను అమలుచేయుటలో ఏదేని చిక్కు ఏర్పడినచో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, అధికారిక గెజిటులో ప్రచురించిన ఉత్తరువు ద్వారా, ఈ చట్టపు నిబంధనలకు అసంగతము కాకుండా అట్టి చిక్కును తొలగించుటకు అవసరమని లేదా ఉపయుక్తమని తోచునట్టి నిబంధనలను చేయవచ్చును. చిక్కులను తొలగించుటకు అధికారము.

అయితే, ఈ పరిచ్ఛేదము క్రింద అట్టి ఉత్తరువు ఏదియు ఈ చట్టము ప్రారంభము నుండి మూడు (3) సంవత్సరముల కాలావధి ముగిసిన పిమ్మట చేయరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన ప్రతియొక ఉత్తరువును అది చేయబడిన తరువాత వీలైనంత త్వరగా రాష్ట్ర శాసనమండలి సమక్షమున ఉంచవలెను.

అనుసూచి

| వరుస సంఖ్య | శాఖ పేరు |
|---|---|
| 1. | ఏజిసి01- (వ్యవసాయ మార్కెటింగ్ మరియు సహకార సచివాలయము) |
| 2. | ఏజిసి02- (వ్యవసాయ శాఖ) |
| 3. | ఏజిసి03- (ఉద్యానవన శాఖ) |
| 4. | ఏజిసి04- (పట్టుపరిశ్రమ శాఖ) |
| 5. | ఏజిసి05- (మార్కెటింగ్ శాఖ) |
| 6. | ఏజిసి06- (సహకార సంఘాల రిజిస్ట్రార్) |
| 7. | ఏహెచ్ఎఫ్01- (పశు సంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్యపరిశ్రమ సచివాలయము) |
| 8. | ఏహెచ్ఎఫ్02- (పశు సంవర్ధక శాఖ) |
| 9. | ఏహెచ్ఎఫ్03- (మత్స్యపరిశ్రమ శాఖ) |
| 10. | బిసిడబ్ల్యు01- (వెనుకబడిన తరగతుల సంక్షేమ సచివాలయము) |
| 11. | బిసిడబ్ల్యు02- (వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ) |
| 12. | ఇఎఫ్ఎస్01- (పర్యావరణం, అడవులు, శాస్త్ర మరియు సాంకేతిక విజ్ఞాన సచివాలయము) |
| 13. | ఇఎఫ్ఎస్02- (ముఖ్య ప్రధాన అటవీ సంరక్షకుడు) |
| 14. | ఇహెచ్ఇ01- (ఉన్నత విద్య సచివాలయము) |
| 15. | ఇహెచ్ఇ03- (కళాశాల విద్యాశాఖ) |
| 16. | ఇహెచ్ఇ04- (రాష్ట్ర ప్రాచీన పత్ర భాండాగారం) |
| 17. | ఇహెచ్ఇ06- (ఓరియంటల్ మ్యాన్స్క్రిప్టుల శాఖ) |
| 18. | ఇఎన్ఇ01- (ఇంధన మరియు మౌలిక సౌకర్యాల సచివాలయము) |
| 19. | ఇఎన్ఇ02- (ప్రభుత్వ ప్రధాన ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్) |
| 20. | ఇఎస్ఇ01- (మాధ్యమిక విద్య సచివాలయము) |
| 21. | ఇఎస్ఇ02- (పాఠశాల విద్యా శాఖ) |
| 22. | ఇఎస్ఇ03- (ప్రభుత్వ పరీక్షల శాఖ) |
| 23. | ఇఎస్ఇ08- (ప్రచురణల రిజిస్ట్రార్) |
| 24. | ఇఎస్ఇ09- (వయోజన విద్యా శాఖ) |
| 25. | ఇఎస్ఇ10- (పబ్లిక్ గ్రంథాలయాల శాఖ) |
| 26. | ఇఎస్ఇ11- (జవహర్ బాల భవన్) |

| | |
|---|---|
| 27. | ఇఎస్ఇ12- (ప్రభుత్వ పాఠ్య పుస్తకముల ముద్రణాలయం) |
| 28. | ఇఎస్ఇ14- (ఇంటర్మీడియట్ విద్యాశాఖ) |
| 29. | ఇడబ్ల్యుఎస్01- (ఆర్థికముగా బలహీన వర్గాల సంక్షేమ సచివాలయము) |
| 30. | ఎఫ్‌సిఎస్01- (ఆహార మరియు పౌరసరఫరాల సచివాలయము) |
| 31. | ఎఫ్‌సిఎస్02- (ఆహార మరియు పౌరసరఫరాల శాఖ) |
| 32. | ఎఫ్‌సిఎస్03- (తూనికలు కొలతల శాఖ) |
| 33. | ఎఫ్‌సిఎస్04- (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదముల పరిష్కార కమీషన్) |
| 34. | ఎఫ్ఐఎన్01- (ఆర్థిక సచివాలయము) |
| 35. | ఎఫ్ఐఎన్02- (ఖజానా మరియు లెక్కల శాఖ) |
| 36. | ఎఫ్ఐఎన్03- (రాష్ట్ర ఆడిట్ శాఖ) |
| 37. | ఎఫ్ఐఎన్04- (జీవిత బీమా శాఖ) |
| 38. | ఎఫ్ఐఎన్05- (చెల్లింపులు మరియు లెక్కల అధికారి) |
| 39. | ఎఫ్ఐఎన్08- (వర్క్స్ అక్కౌంట్స్ డైరెక్టరేట్) |
| 40. | ఎఫ్ఐఎన్09- (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్) |
| 41. | జిఏడి01- (సాధారణ పరిపాలన సచివాలయము) |
| 42. | జిఏడి02- (సమాచార మరియు పౌర సంబంధాల శాఖ) |
| 43. | జిఏడి03- (ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్) |
| 44. | జిఏడి04- (క్రమశిక్షణ చర్యల ట్రిబ్యునల్) |
| 45. | జిఏడి05- (అవినీతి నిరోధక విభాగము) |
| 46. | జిఏడి06- (ప్రోటోకాల్ డైరెక్టరేట్) |
| 47. | జిఏడి07- (గవర్నర్ మరియు గవర్నర్ సచివాలయము) |
| 48. | జిఏడి08- (లోకాయుక్త మరియు ఉప-లోకాయుక్త) |
| 49. | జిఏడి10- (విజిలెన్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జనరల్) |
| 50. | జిఏడి11- (ఆంధ్రప్రదేశ్ భవన్, కొత్త ఢిల్లీ) |
| 51. | జిఏడి12- (ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ కమీషన్) |
| 52. | జిఏడి16- (ప్రధాన ఎన్నికల అధికారి) |
| 53. | జిఏడి17- (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలన ట్రిబ్యునల్) |
| 54. | జిఏడి18- (అనువాద శాఖ డైరెక్టరేట్) |
| 55. | జిఏడి19- (ఆంధ్రప్రదేశ్ సమాచార కమీషన్) |

| | |
|---|---|
| 56. | జిఏడి20- (ప్రత్యేక అమలు విభాగము) |
| 57. | జిఏడి57- (ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)) |
| 58. | జిడబ్ల్యుఎస్01- (గ్రామ వాలంటీర్లు/వార్డు వాలంటీర్ల సచివాలయము మరియు గ్రామ సచివాలయములు/ వార్డు సచివాలయములు (జివిడబ్ల్యువి మరియు విఎస్‌డబ్ల్యుఎస్)) |
| 59. | జిడబ్ల్యుఎస్02- (గ్రామ వాలంటీర్లు/వార్డు వాలంటీర్లు మరియు గ్రామ సచివాలయములు/వార్డు సచివాలయముల డైరెక్టరేట్) |
| 60. | హెచ్‌ఎమ్‌ఎఫ్01- (ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ సచివాలయము) |
| 61. | హెచ్‌ఎమ్‌ఎఫ్02- (వైద్య విద్య శాఖ) |
| 62. | హెచ్‌ఎమ్‌ఎఫ్03- (ప్రజా ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమశాఖ) |
| 63. | హెచ్‌ఎమ్‌ఎఫ్04- (కుటుంబ సంక్షేమ శాఖ) |
| 64. | హెచ్‌ఎమ్‌ఎఫ్05- (వ్యాధి నివారక వైద్య సంస్థ) |
| 65. | హెచ్‌ఎమ్‌ఎఫ్06- (ఆయుర్వేద, యోగ, యునాని, సిద్ధ మరియు హోమియోపతి (ఆయుష్) శాఖ) |
| 66. | హెచ్‌ఎమ్‌ఎఫ్07- (ఔషధముల నియంత్రణ పరిపాలన) |
| 67. | హెచ్‌ఓఎమ్01- (అంతరంగిక సచివాలయము) |
| 68. | హెచ్‌ఓఎమ్02- (డైరెక్టర్ జనరల్ మరియు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) |
| 69. | హెచ్‌ఓఎమ్03- (జైళ్ల డైరెక్టర్ జనరల్ మరియు ఇన్‌స్పెక్టర్ జనరల్) |
| 70. | హెచ్‌ఓఎమ్04- (ముద్రణ, స్టేషనరి మరియు సామాగ్రి కొనుగోలు శాఖ) |
| 71. | హెచ్‌ఓఎమ్05- (రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన మరియు అగ్నిమాపక సేవల డైరెక్టర్ జనరల్) |
| 72. | హెచ్‌ఓఎమ్06- (సైనిక సంక్షేమ శాఖ) |
| 73. | హెచ్‌ఓఎమ్07- (పోలీస్ అకాడమీ) |
| 74. | హెచ్‌ఓఎమ్09- (నిఘా శాఖ) |
| 75. | హెచ్‌ఓఎమ్11- (హోమ్ గార్డులు) |
| 76. | హెచ్‌ఓఎమ్12- (ప్రత్యేక రక్షణ దళము) |
| 77. | హెచ్‌ఓఎమ్13- (గ్రే హౌండ్స్) |
| 78. | హెచ్‌ఓఎమ్15- (ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల నిరోధక సంస్థ (అక్టోపస్)) |
| 79. | హెచ్‌ఓఎమ్16- (పోలీస్ కమీషనర్, విశాఖపట్నం) |
| 80. | హెచ్‌ఓఎమ్17- (పోలీస్ కమీషనర్, విజయవాడ) |
| 81. | హెచ్‌ఓఎమ్18- (ప్రాసిక్యూషన్స్ శాఖ) |
| 82. | హెచ్‌ఓఎమ్19- (నేర పరిశోధన శాఖ (సిఐడి)) |

| | |
|---|---|
| 83. | హెచ్ఒఎమ్20- (ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పోలీస్ (ఎపిఎస్‌పి)) |
| 84. | హెచ్ఒయు01- (గృహనిర్మాణ సచివాలయము) |
| 85. | హెచ్ఒయు02- (బలహీన వర్గాల గృహ నిర్మాణము) |
| 86. | ఐసిడి01- (జలవనరుల సచివాలయము) |
| 87. | ఐసిడి02- (ఆయకట్టు ప్రాంత అభివృద్ధి సంస్థ) |
| 88. | ఐసిడి03- (భూగర్భ జలవనరుల శాఖ) |
| 89. | ఐసిడి05- (జలవనరులు (పరిపాలన)) |
| 90. | ఐసిడి06- (భారీ నీటి పారుదల, వరద నియంత్రణ మరియు మురుగునీటి కాలువల నిర్వహణ) |
| 91. | ఐసిడి08- (చిన్నతరహా సాగునీటి పారుదల శాఖ) |
| 92. | ఐసిడి12- (ఎన్.టి.ఆర్ తెలుగు గంగ ప్రాజెక్టు) |
| 93. | ఐసిడి17- (సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్) |
| 94. | ఐసిడి18- (అంతర్ రాష్ట్ర జలవనరులు) |
| 95. | ఐసిడి19- (టెండర్ల కమీషనరేట్) |
| 96. | ఐసిడి20- (సాగునీటి ప్రాజెక్టులు, కడప) |
| 97. | ఐసిడి21- (హైడ్రాలజీ శాఖ) |
| 98. | ఐసిడి25- (సాగునీటి ప్రాజెక్టులు, ఉత్తర కోస్తా జిల్లాలు) |
| 99. | ఐసిడి26- (సాగునీటి ప్రాజెక్టులు, ఒంగోలు) |
| 100. | ఐసిడి27- (సాగునీటి ప్రాజెక్టులు, అనంతపూర్) |
| 101. | ఐసిడి28- (పోలవరం ప్రాజెక్టు) |
| 102. | ఐసిడి32- (సాగునీటి ప్రాజెక్టులు, కర్నూలు) |
| 103. | ఐసిడి33- (పునరావాసం మరియు పునరుద్ధరణ కమీషనరేట్) |
| 104. | ఐసిడి34- (నాణ్యతా నియంత్రణ విభాగం, ఆంధ్రప్రాంతము) |
| 105. | ఐసిడి43- (గోదావరి డెల్టా వ్యవస్థ, ధవళేశ్వరం) |
| 106. | ఐసిడి44- (కృష్ణా డెల్టా వ్యవస్థ, విజయవాడ) |
| 107. | ఐఐడి01- (మౌళిక సౌకర్యాలు మరియు పెట్టుబడి సచివాలయము) |
| 108. | ఐఐడి02- (రాష్ట్ర ఓడరేవుల డైరెక్టరేట్) |
| 109. | ఐఎన్‌సి01- (పరిశ్రమలు మరియు వాణిజ్య సచివాలయము) |
| 110. | ఐఎన్‌సి02- (పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఎగుమతుల ప్రోత్సాహక శాఖ) |
| 111. | ఐఎన్‌సి03- (చేనేత మరియు జౌళి శాఖ) |

| | |
|---|---|
| 112. | ఐఎన్‌సి04- (గనులు మరియు భూగర్భ శాఖ) |
| 113. | ఐఎన్‌సి05- (చెరకు కమీషనర్) |
| 114. | ఐటిసి01- (సమాచార సాంకేతిక విజ్ఞానము, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ల సచివాలయము) |
| 115. | ఎల్‌ఏఇ01- (కార్మిక మరియు ఉపాధి సచివాలయము) |
| 116. | ఎల్‌ఏఇ03- (కార్మిక శాఖ) |
| 117. | ఎల్‌ఏఇ05- (ఫ్యాక్టరీల శాఖ) |
| 118. | ఎల్‌ఏఇ10- (కార్మిక న్యాయస్థానము, గుంటూరు) |
| 119. | ఎల్‌ఏఇ11- (కార్మిక న్యాయస్థానము-కమ్-పరిశ్రమల ట్రిబ్యునల్, విశాఖపట్నం) |
| 120. | ఎల్‌ఏఇ12- (కార్మిక న్యాయస్థానము, అనంతపూర్) |
| 121. | ఎల్‌ఏఇ18- (వైద్య బీమా సేవల శాఖ) |
| 122. | ఎల్‌ఏఇ19- (బాయిలర్స్ శాఖ) |
| 123. | ఎల్‌ఏడబ్ల్యు01- (న్యాయ సచివాలయము) |
| 124. | ఎల్‌ఏడబ్ల్యు02- (హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్) |
| 125. | ఎల్‌ఏడబ్ల్యు04- (ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ జనరల్) |
| 126. | ఎల్‌ఏడబ్ల్యు05- (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవల ప్రాధికార సంస్థ) |
| 127. | ఎల్‌ఏడబ్ల్యు06- (ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ అకాడమి) |
| 128. | ఎల్‌ఏడబ్ల్యు51- (జ్యుడీషియల్ ప్రీవ్యూ జడ్జి) |
| 129. | ఎల్ఇజి01- (శాసనమండలి సచివాలయము) |
| 130 | ఎమ్ఏయు01- (పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి సచివాలయము) |
| 131. | ఎమ్ఏయు02- (పురపాలక పరిపాలన శాఖ) |
| 132. | ఎమ్ఏయు03- (టౌన్ మరియు కంట్రీ ప్లానింగ్ శాఖ) |
| 133. | ఎమ్ఏయు04- (ప్రజా ఆరోగ్య ఇంజనీరింగ్ శాఖ) |
| 134. | ఎమ్ఎన్‌డబ్ల్యు01- (అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ సచివాలయము) |
| 135. | ఎమ్ఎన్‌డబ్ల్యు02- (అల్ప సంఖ్యాక వర్గాల కమీషన్) |
| 136. | ఎమ్ఎన్‌డబ్ల్యు03- (అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ) |
| 137. | పిబిఇ01- (ప్రభుత్వరంగ సంస్థల సచివాలయము) |
| 138. | పిఎల్‌జి01- (ప్రణాళిక సచివాలయము) |
| 139. | పిఎల్‌జి02- (అర్థ మరియు గణాంక శాఖ) |
| 140. | పిఆర్ఆర్01- (పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి సచివాలయము) |

| | |
|---|---|
| 141. | పిఆర్ఆర్02- (పంచాయతీరాజ్ శాఖ) |
| 142. | పిఆర్ఆర్03- (పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ) |
| 143. | పిఆర్ఆర్04- (రాష్ట్ర ఎన్నికల కమీషన్) |
| 144. | పిఆర్ఆర్05- (గ్రామీణాభివృద్ధి శాఖ) |
| 145. | పిఆర్ఆర్06- (గ్రామీణ నీటిసరఫరా శాఖ) |
| 146. | పిఆర్ఆర్07- (ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి అకాడమి (అపార్డ్)) |
| 147. | ఆర్ఇవి01- (రెవెన్యూ సచివాలయము) |
| 148. | ఆర్ఇవి02- (భూ పరిపాలన శాఖ) |
| 149. | ఆర్ఇవి03- (వాణిజ్య పన్నుల శాఖ) |
| 150. | ఆర్ఇవి04- (అబ్కారీ శాఖ) |
| 151. | ఆర్ఇవి05- (సర్వే సెటిల్‌మెంట్ మరియు భూ రికార్డుల శాఖ) |
| 152. | ఆర్ఇవి07- (దేవదాయ శాఖ) |
| 153. | ఆర్ఇవి08- (స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖ) |
| 154. | ఆర్ఇవి10- (సహాయ మరియు విపత్తు నిర్వహణ కమీషనరేట్) |
| 155. | ఆర్ఇవి11- (ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను అపిలేట్ ట్రిబ్యునల్, విశాఖపట్నం) |
| 156. | ఆర్టిజి01- (రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ) |
| 157. | ఎస్ఇఐ01- (నైపుణ్య అభివృద్ధి, వ్యవస్థాపకత మరియు నవకల్పనల సచివాలయము) |
| 158. | ఎస్ఇఐ02- (ఉపాధి మరియు శిక్షణా శాఖ) |
| 159. | ఎస్ఇఐ03- (సాంకేతిక విద్యా శాఖ) |
| 160. | ఎస్ఒడబ్ల్యు01- (సాంఘిక సంక్షేమ సచివాలయము) |
| 161. | ఎస్ఒడబ్ల్యు02- (సాంఘిక సంక్షేమ శాఖ) |
| 162. | ఎస్ఒడబ్ల్యు03- (గిరిజన సంక్షేమ శాఖ) |
| 163. | ఎస్ఒడబ్ల్యు04- (గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ) |
| 164. | టిఆర్‌బి01- (రవాణా, రహదారులు మరియు భవనముల సచివాలయము) |
| 165. | టిఆర్‌బి02- (రాష్ట్ర రహదారులు మరియు రహదారి భద్రతా పనుల (ఆర్ఎస్‌డబ్ల్యు) పరిపాలన ఇఎన్‌సి (ఆర్&బి) |
| 166. | టిఆర్‌బి03- (రవాణా శాఖ) |
| 167. | టిఆర్‌బి14- (ప్రజా రవాణా శాఖ) |
| 168. | డబ్ల్యుడిసి01- (మహిళా, శిశు, విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సచివాలయము) |

| | |
|---|---|
| 169. | డబ్ల్యుడిసి02- (మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ) |
| 170. | డబ్ల్యుడిసి03- (విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్‌జెండర్లు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ) |
| 171. | డబ్ల్యుడిసి04- (బాల నేరస్థుల సంక్షేమ శాఖ) |
| 172. | వైటిసి01- (యువజన మరియు క్రీడల సచివాలయము) |
| 173. | వైటిసి02- (సాంస్కృతిక వ్యవహారాల శాఖ) |
| 174. | వైటిసి03- (పర్యాటక శాఖ) |
| 175. | వైటిసి04- (యువజన సర్వీసుల శాఖ) |
| 176. | వైటిసి05- (నేషనల్ కాడేట్ కార్పస్ (ఎన్‌సిసి) శాఖ) |
| 177. | వైటిసి07- (పురావస్తు మరియు మ్యూజియముల శాఖ) |

## <u>ఆర్థిక వివరణ</u>

02-06-2014న లేదా అంతకుముందు కాంట్రాక్ట్ ప్రాతిపదికపై నియమించబడి మరియు ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న, దాదాపు 10,117 మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించడానికి ఒక బిల్లు ప్రవేశపెట్టాలని ప్రతిపాదించడమైనది. దీని ద్వారా సంవత్సరానికి దాదాపు రూ.311 కోట్ల ఆర్థిక భారం పడనున్నది.

బుగ్గన రాజేంద్రనాథ్

ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, నైపుణ్యాభివృద్ధి,
శిక్షణ మరియు శాసనసభ వ్యవహారముల శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 1(3), 2(6), 3(5) మరియు 6లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నవి.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినది. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అది శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనది సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినది.

బుగ్గన రాజేంద్రనాథ్

ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, నైపుణ్యాభివృద్ధి,
శిక్షణ మరియు శాసనసభ వ్యవహారముల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసు క్రమబద్ధీకరణ బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

బుగ్గన రాజేంద్రనాథ్
ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, నైపుణ్యాభివృద్ధి,
శిక్షణ మరియు శాసనసభ వ్యవహారముల శాఖ మంత్రి.

డా. పి.పి.కె. రామాచార్యులు,
ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర శాసన మండలి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.